## శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి మహోత్సవాలకు మంత్రి బీసీకి ఆహ్వానం

### - జ్యోతి మహోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి బీసీ



**బనగానపల్లె, మార్చి16, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రముఖ శక్తిక్షేత్రమైన నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి మహోత్సవాలకు రా ష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దంపతులను ఆలయ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ శర్మలు ఆహ్వానించారు. బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు ఉగాది పండుగను పురస్కరించుకుని ఈనెల 30వ తేది నుండి ఏప్రిల్ 5వ తేది వరకు అమ్మవారి రాయబారాది జ్యోతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ ఆదివారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కలిసి ఆహ్వానపత్రికను అందజేసి ఉగాది ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి జ్యోతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉగాది ఉత్సవాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో చలువ పందిళ్లు, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేసి అమ్మవారి దర్శనం త్వరగా అయ్యేలా చూడాలని సూచించారు. ఉగాది బ్రహ్మోత్సవాల్లో అమ్మవారిని దర్శనం చేసుకుని అమ్మవారి ఆశీర్వచనాలు పొందాలని సూచించారు.

## అమరజీవి పొట్టిశ్రీరాములు సేవలు చిరస్మరణీయం

**నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి**


అమరజీవి పొట్టిశ్రీరాములు సేవలు చిరస్మరణీయమని ఎపి న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ కొనియాడారు. పొట్టిశ్రీరాములు జయంతిని పురస్కరించుకుని నంద్యాలలోని సంజీవనగర్ గేటు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు స్వాతంత్ర్యపోరాటంలో భాగంగా ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని జైలు పాలయ్యారన్నారు. 1941-42 లో సత్య గ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని మూడుసార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు. ఆంధ్రరాష్ట్రసాధనకు ప్రాణాలర్పించిన పొట్టిశ్రీరాములు త్యాగనీయులన్నారు. దేశంలో మొదటి భాష ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కావడానికి ప్రాణత్యాగం చేసిన మహానీయుడన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్దరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేశారన్నారు.పొట్టిశ్రీరాములు ఉద్యమఫలితంగా 1953 నవంబరు 1న కర్నూలు రాజధానిగా ఎపి అవతరించిందన్నారు. ప్రజల కోసం జీవితాలను త్యాగంచేసిన మహానీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ వారి ఆశయసాధనకు ముందుకు వెళ్లాలని మంత్రి ఫరూక్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మున్సిపల సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# దాహం..దాహం..!

- అధికారుల ఆదేశాలు మాటలకే పరిమితమా..?
- నీటి కోసం.. సుదూర ప్రాంతాలకు.
- అధికారులు పర్యవేక్షణలో.. లోపం
- దాహం తీర్చడంలో అధికారులు విఫలం.





వేసవికాలం వచ్చిందంటే అధికారులు ప్రజల దాహం తీర్చేందుకు జిల్లాస్థాయి అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని మండల స్థాయి అధికారులకు ఆదేశాలను జారీ చేస్తారు మండల స్థాయి అధికారులు మాత్రం మాకు అవి ఏం పట్టలేదు అన్నట్టు వ్యవహరిస్తూ కనీసం గ్రామాల వైపు కూడా చూడకుండా ప్రజా దాహం తీర్చడంలో అధికారులు విఫలం చెందారని గ్రామాల్లో ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలే వేసవికాలం నీరు దొరక ఇబ్బందులు పడుతుంటే ఉన్న నీటిని సక్రమంగా ప్రజల అందించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు. కనీసం వాడుకునేందుకు అయినా బోరు బావులు నీళ్లు తెచ్చుకుందాం అంటే కూడా ఆ బోరు బావులు కూడా ఇంకి పోవడంతో గ్రామాల్లో నీటి కష్టాలు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

**ఆదోని/ఆదోని రూరల్ మార్చి 16 ప్రభాతవార్త :** తాగునీటి కోసం పనులను సైతం వదులుకొని నీటి కోసం పడిగాపులు కాస్తే గ్రామాలలో కొన్ని కాలనీలకు నీరు వదిలితే మరికొన్ని కాలనీలకు నీరు వదలాల్సిన సమయం ఉన్న పైనుంచి కాంట్రాక్టర్లు వాటర్ మ్యాన్లకు ఫోన్ చేసి మీ సమయం అయిపోయింది మీరు నీళ్ల బంద్ చేయండి. వాటర్ మ్యాన్ ల ద్వారా నీళ్లను బంద్ చేయిస్తూ గ్రామాల్లో కొందరికి నీళ్ల అందితే మరికొందరికి నీళ్లందకుండా నాన్న ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఒకవైపు జిల్లా స్థాయి అధికారులు ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజల యొక్క దాహం తీర్చాలని పలుమార్లు మీటింగ్లు ఏర్పాటు చేసి అధికారులకు ఆదేశాలు ఇచ్చిన అవేమీ పట్టనట్లు కనీసం అధికారులు గ్రామాల వైపు కూడా చూడకుండా ఉండడంతో కాంట్రాక్టర్లు గ్రామాలకు సక్రమంగా నీళ్లు అందించకుండా గ్రామాల్లో ప్రజలను ఇబ్బందులకు గురి ఉరిచేస్తున్నట్లు గ్రామాల్లో ప్రజలు వాపోతు న్నారు. ఎవరైనా మా గ్రామాలకు నీళ్లు రాలేదని అడిగితే మధ్యలో పైప్ లైన్ రిపేరీ. విద్యుత్ సక్రమంగా లేదు పలు సాకులు చెబుతూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు . నీటి కోసం పొలాల్లో ఉన్న బోరు బావుల దగ్గరకు వెళ్లి నీళ్ల తెచ్చుకోవాల్సిన దుస్థితి గ్రామాల్లో ఏర్పడింది. ఆదోని నియోజకవర్గం లో పెసలబండ పథకం కింద దాదాపు 16 గ్రామాలకు నీటి సరఫరా చేస్తున్నారు అయితే దాదాపు 15 రోజులైనా బసరకోడు గ్రామానికి తాగునీరు రాలేదని బసరకోడు గ్రామస్తులు ఉచ్చరప్ప వారితోపాటు మరికొందరు కాళీ బిందెలతో నీటి కోసం పడిగాపులు కాస్తున్నామని తెలిపారు. ఏదేమైనప్పటికీ గ్రామాల్లో ప్రజల యొక్క నీటి దాహం తీర్చటంలో అధికారులు విఫలం చెందాలని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు చొరవ చూపి గ్రామాల్లో నీటి సమస్యలను పరిష్కార మార్గం చూపాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. నీళ్ల అందిస్తున్నాం ఆర్డబ్ల్యూఎస్ ఎ ఇ... పెసలుబండ స్కీం కింద 16 గ్రామాలకు నీళ్ల సక్రమంగా అందిస్తున్నామని ఆర్డబ్ల్యూసీ ఎ ఇ మధు కృష్ణ తెలిపారు అయితే బసరకోడు గ్రామంలో మోటర్ పంపు రిపేరీ రావడంతో ఒక్కరోజు లేట్ అయిందని మోటర్ ను రిపేరు చేయించి గ్రామస్తులకు నీరు అందించామని తెలిపారు అలాగే గ్రామాల్లో కూడా పర్యవేక్షిస్తున్నామని అన్నారు

## త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలి

### : అధికారులను ఆదేశించిన మంత్రి

**నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజాసమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను రోడ్లుభవనాలు, మౌలికసదుపాయాలు, పెట్టు బడులశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి ఆదేశించారు. ఆదివారం బనగానపల్లెలోని ఆయన కార్యాల యంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో నంద్యాల జిల్లా పలుమూల నుంచి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వినతిపత్రాలను స్వీకరించారు. అర్జీలస్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధవర్గాల ప్రజలు, కూటమినాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. అక్కడికక్కడే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి బిసి.జనార్ధనరెడ్డి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలనుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. నా యయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తాన న్నారు. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## అక్రమంగా నిల్వఉంచిన.. పట్టుడుకర్రల స్వాదీనంలో అటవీశాఖ

: పిన్నాపురం గ్రామంలో అటవీశాఖ అధికారుల దాడులు
: ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ ఆదేశాలు
: బైర్లూటి రేంజర్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జల్లాడపట్టిన నిఘా
: వేసవికాలంలో వన్యప్రానుల దాహార్తి తీర్చే విదంగా ప్రజలు సహకరించండి



**ఆత్మకూరు, మార్చి16, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కునేందుకు శ్రీశైలంకు తరలివెళ్లే కన్నడిక భక్తాదులు అధిక సంఖ్యలో బ్రహ్మారాంభిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం పాదయాత్రగా తరలి వెళ్లనున్నారు. పండుగను పురష్కరించుకోని తిరుగు ప్రయాణంలో పట్టుడు కర్రలు, చాటలు, వెదురు కలపను తీసుకవెళ్లకుండా అటవీశాఖ అధికారులు ఆదివారం అక్రమంగా నిల్వ ఉంచిన పట్టుడు కర్రలను స్వాదీనం చేసుకున్నారు. ఆత్మకూరు వన్యప్రాని విభాగం డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ ఆదేశాలతో బైర్లూటి రేంజర్ కృష్ణ ప్రసాద్ ఆద్వర్యంలో నాగులూటి రేంజ్ పరిధిలోని పిన్నాపురం గ్రామంలో దాడులను చేసి అక్రమంగా నిల్వ ఉంచిన పట్టుకర్రలు, ఎదురు బొంగులతో పాటు ఇతర కలపను స్వాదీనం చేసుకున్నట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే శ్రీశైలం జరగబోయో ఉగాది పండుగ బ్రహ్మాత్సవాల సందర్బంగా ఇతర రాష్ట్రల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో శ్రీశైలానికి తరలి వెళ్లి తిరుగు ప్రయాణంలో పట్టుడు కర్రలను కొనుగోలు చేసి తీసుకోని వెళ్తూన్న సమాచారం అటవీశాక ఉన్నతాధికారుల దృష్టికి రావడంతో ముందస్తుగానే అటవీశాఖ అధికా రుల ఆదేశాలతో ప్రతి ఇంటింటికి తిరిగి దాడులు కొనసాగించామని వివరించారు. ముఖ్యంగా అటవీకి సమీపంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు వేసవి కాలంలో వన్యప్రానులు నీటి వసతులు ఉన్న ప్రదేశాల దగ్గరకు వస్తే వాటి దాహార్తీనీ తీర్చుకునే సమయంలో వేటాడి చంపిన, ఉచ్చులు వేసిన అటవీ హక్కుల చట్టం క్రింద కేసులు నమోదు చేయక తప్పదని బైర్లూటి రేంజర్ కృష్ణ ప్రసాద్ ఘాట్‌గా హెచ్చరించారు. నాగులూటి, బైర్లూటి రేంజ్‌లపరిధిలో కళాజాత ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు వన్యప్రానులపై అటవీ సంరక్షణ, అగ్రి ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ఏదైన సమాచారం ఉంటే గ్రామీణ ప్రాంత ప్రజలు నేరుగా అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ దాడుల్లో నాగులూటి డిఆర్వో, ఎఫ్ఎస్ఓలు మద్దిలేటి, కుమార్, మదుబాబు, ఎఫ్‌బిఓ, ప్రొటెక్షన్ వాచ్చర్లు, బైర్లూటి రేంజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## నిబంధనలకు విరుద్ధమైన ఏఈల తొలగింపులో జాప్యమెందుకు..?

: విధుల్లో ఉద్యోగుల కొనసాగింపుల్లో ఆంతర్యం ఏమిటి..?
: పూర్వపు ఈఓ ఉత్తర్వుల అమలుకు జాప్యమేందుకు..?



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి16, ప్రబబాతవార్త** అష్టధశ శక్తిపీఠం, ద్వాదశ జోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఇంజనీరింగ్ విభాగములో ఆవుట్ సోర్సింగ్ పద్దతిలో విధులను నిర్వర్తిస్తున్న 5మంది ఏఈలను, ఒక వర్కఇన్స్‌పేక్టర్‌ని మొత్తం 6 మందిని గత ఏడాది డిసెంబర్ నెల నుండి విధుల నుండి నిలుపుదల చేస్తు శ్రీశైలదేవస్థానం పూర్వపు కార్యనిర్వహాణాధికారి (ఎఫ్.ఏ.సి)ఎస్.ఎస్.చంద్రశేఖర అజాద్ క్షేత్రస్థాయిలో ఆధ్యయన అనంతరం తోలగిస్తున్నట్లు ఉత్తర్వులు వెలువరించారు. ఈక్రమంలోనే శ్రీశైలదేవస్థానం నందలి ఇంజనీరింగు విభాగం నందు వర్కలోడ్/నూతన సిబ్బంది యొక్క అవసరం లేనందున సర్వీస్ రూల్స్2000 నందలి రూల్44 ప్రకారము అనగా ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చెంజ్/పేపరు నోటిఫికేషన్/వ్రాతపరీక్షల ద్వారా కాకుండా కేవలం వొత్తిడి/బలవంతముగా అవుట్ సోర్సింగ్ పద్దతిపై నియామకం కాబడిన సిబ్బంది యొక్క విధుల నుండి నిలుపుదల చేస్తున్నట్లుగా ఉత్తర్వులలో పేర కనడం జరిగింది. విధుల నుండి తొలగింపుపై ఉత్తర్వులు వెలువడిన ఆ యొక్క ఏఈలను, వర్కఇన్స్ పేక్టర్‌ను విధుల్లో కొనసాగింపుల్లో అంతర్యం ఏమిటన్నది క్షేత్ర ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది. పూర్వపు ఈఓ వారు ఉత త్ర్వులను జారి చేసిన అమలుకు జాప్యమేందుకు అన్నది ప్రశ్నర్థాకంగా మారింది. సర్విస్ రూల్ ప్రకారం నియామకాలు జరగాలేదన్నది వాస్తవం కాదా...?జారి చేసిన ఉత్తర్వులు సర్విసు రూల్స్‌కు విరుద్దంగా ఏమైన ఉన్నాయా...? అధికారి జారిచేసిన ఉత్తర్వులు చెల్లవా...?అన్న గుసగుసలు వినబడుచున్నాయి. ఉత్తర్వులు వెలువడి మూడు నెలలు అవుతున్నప్పటికి కొనసాగింపులో ఎవరైన తేరవేనుక ఉండి చక్రం తిప్పుతున్నారా అన్న సందేహాలు ఉత్పమన్నమవుతున్నాయి. పూర్వపు ఈఓ ఉత్తర్వులలో స్పష్టంగా కనబరుస్తూ ఇంజనీరింగ్ విభాగంలోని అవుట్‌సోర్సింగ్ సిబ్బందిగా కొనసాగుతున్న వారు సరైన ప్రోసీజర్ లేకుండా నియామకము జరిగిందని, వారికి సబ్జెక్టుపై ఎటువంటి అవగాహన లేదని మరియు ఇది పూర్తిగా వెనుక సైడ్ ప్రవేశం అని మరియు నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యత లేని వ్యక్తులను దేవాలయంలోకి చేర్చడం తప్ప మరోకటి కాదని, ఈ పోస్టులు క్యాడర్ స్ట్రేగ్తకు మించినవి, కమీషనర్ సూచలకు తప్పుడు భాష్యం చెప్పి ఆలయ సిబ్బంది తమ పిల్లలను విధుల యందు తీసుకున్నారని తెలుపుతూ లేఖలో కనబరిచారు. ఉత్తర్వుల అమలుకు ఎవ్వరు అడ్డుతగుల ుతున్నారు..? కొనసాగింపులో లోగుట్టు ఏమైన ఉందా..? నాణ్యత లేని సిబ్బందితో పనులు చెయించుకునేందుకు ఉత్సహం ఏమైన చూపుతునా న్నరా...?ఏమై ఉంటుందో ఆ శ్రీశైల మల్లన్ననే నిగ్గుతేల్చాల్సి ఉంటుంది. పూర్వపు ఈఓ ఎస్.ఎస్.చంద్రశేఖర అజాద్ (ఎఫ్.ఏ.సి) అధికారి ఇంజనీరింగు విభాగంలో నిబందనలకు విరుద్దంగా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల తోలగింపు ఉత్తర్వుల జారి అమలుపై శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహాణాదికారి ఎం.శ్రీనివాసరావు దేవదాయశాఖ ఉన్నాతాదికారులకు లేఖ పంపినట్లు విశ్వసనీయ సమాచారం. ఎది ఏమైనప్పటికిని ఇంజనీరింగు విభాగంలో నిబందనలకు విరుద్ధంగా, సబ్జక్టుపై అవగాహన లేని ఉద్యోగులను విధుల్లో కొనసాగించడం మల్లన్న ఆదాయానికి గండిపడుతునేట్లేనని మల్లన్న భక్తులు అబిప్రాయపడుతున్నారు.




## అర్ధరాత్రి సమయంలో వంకను.. తోడేస్తున్నారు..!

- పది ట్రాక్లర్లు,జెసిబితో అక్రమ తవ్వకాలు
- వివిధ గ్రామాలకు గరుసును తరలిస్తున్న అక్రమార్కులు
- మూడు రోజులుగా కొనసాగుతున్న అక్రమ దందా..
- పట్టించుకోవడం మానేసిన సంబంధిత అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగండి





**మంత్రాలయం, మార్చి 16, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. గరుసు, మటి, ఇసుకను అక్రమంగా తోడేస్తున్నారు. వాగులు, వంకలు, తుంగభద్ర నది ఎక్కడపడితే అక్కడ తవ్వేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మండలంలో వీరిని అడిగే నాధుడే కరువయ్యాడు. సంబంధిత అధికారులు కూడా పట్టించు కోకపోవడంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. తద్వారా అక్రమార్కులు రూ.లక్షలు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. వివరాలమేరకు మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఉన్న వంకను అర్ధరాత్రి సమయంలో అక్రమార్కులు యధేచ్ఛగా తోడేస్తున్నారు. సుమారు పది ట్రాక్టర్లు, ఓ జెసిబితో వంకను తోడేస్తూ అక్రమ సంపాదన చేస్తున్నారు. గతమూడు రోజులుగా ఈ అక్రమదందా కొనసాగుతోంది. సూగూరు వంకనుండి మాధవరం, చెట్నహళ్ళి, మంత్రాలయం తదితర గ్రామాలకు ఈ గరుసును రవాణా చేస్తున్నారు. ఒక్కోట్రాక్టర్ గరుసును రూ.1000 నుండి రూ.1500 వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలోనే మండల తహశిల్దార్ సల్కాపురం రవి ఎవరుకూడా వంకలో అధికారుల అనుమతులు లేకుండా గరుసు, ఇసుక, మట్టిని తరలించవద్దని ఆదేశాలు జారీచేశారు. అయినా కూడా అక్రమార్కులు ప్రభుత్వ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ వంకను ఇష్టానుసారంగా తోడేస్తున్నారు. గరుసున రవాణా చేయాలంటే మైనింగ్, పోలీస్, రెవిన్యూ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. అయితే వీరుమాత్రం ప్రభుత్వ నిబ ంధనలు తుంగలోతొక్కి యధేచ్ఛగా గరుసును అక్రమంగా తోడేస్తూ అక్రమార్జనకు తెరలేపారు. వీరికి మండలంలోని కొంతమంది ప్రభుత్వ అధికారుల అండదండలు కూడా ఉన్నట్లు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వంకలో గరుసును తోడకుండా అక్రమార్కుల వాహనాలను సీజ్‌చేసి చర్యలుతీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై మండల తహశిల్దార్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా గరుసు అక్రమ ంగా రావాణా చేస్తున్న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలతో పాటు వాహనాలను సీజ్‌చేస్తామని తెలియజేశారు.

## టమోటా జ్యూస్ ఫ్యాక్టరీకి నిధులు మంజూరు చేసింది జగన్‌మోహన్‌రెడ్డి

### - మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



**పత్తికొండ, మార్చి 16, ప్రభాతవార్త:** పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించి అమోదం తెలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. ఆదివారం తన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతు జీవోలు స్థలం మార్చి ఫ్యాక్టరీ ఏర్పాటుకు భూమి పూజ చేస్తే తామే సాధించినట్లుగా ప్రగల్బాలు పలికితే నమ్మే స్థితిలో రైతులు, ప్రజలు లేరని ఆమె తెలిపారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీలో అవకాశం ఇస్తే ఎమ్మెల్యే కేఈ సమస్యలను ప్రస్తావించకుండా అనవసర విషయాలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఆమె ఎద్దేవ చేశారు. టమోటా ఫ్యాక్టరీతో పాటు ఈ ప్రాంత రైతులు ఎక్కువగా పండించే ఉల్లి ప్రాసెసింగ్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేసేందుకు, మరెన్నో సమస్యలను పరిష్కారించే దిశగా మాట్లాడకుండా అవగాహన రాహిత్యంతో వ్యవహారిస్తున్నారని విమర్శించారు. చెరువుల స్టోరేజ్ సామర్థ్యాన్ని పెంచి భూగర్బ జలాల పెరుగుదలకు నిధులు కేటాయిస్తే వాటిలో అవినీతి జరిగిందని ఆరోపించడం అవివేకం అన్నారు, ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కాంట్రాక్టర్ పనులు చేస్తారే కాని ఎమ్మెల్యే చేయరు అన్న విషయం కూడా తెలియక పోవడం రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుండి వచ్చిన ఎమ్మెల్యే కేఈకి తెలియకపోవడం విడ్డూరంగా ఉందని ఆమె తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తు అక్రమ కేసులతో పరిపాలన చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన పత్తికొండ ఎమ్మెల్యే అభివృద్ధిపై దృష్టి పెడితే తాము సహాకరించేందుకు సిద్దంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎం.పి.పి. మండల కన్వీనర్ ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచులు, ఎం.పి.టి.సిలు పాల్గొన్నారు.

# అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణంతో అభివృద్ధికి ఆటంకమా..?

- అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే ప్రమాదాలు రోడ్డు ప్రమాదాలు జరిగేనా..?
- బ్రిడ్జి నిర్మిచాలని, నిర్మించకూడదని భిన్నాభిప్రాయాలు..



**పాములపాడు (రూరల్), మార్చి 16, ప్రభాతవార్త:** కర్నూలు నుండి అమరావతికి జాతీయ రహదారి (నేషనల్ హైవే 340-సి) పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అందులోకర్నూలు నుండి మల్లెం గ్రామం వరకు ప్యాకేజీ-1 జాతీయరహదారి పనులు పూర్తి అయిపోయాయి. రెండవ ప్యాకేజీ మల్లెం నుండి బైర్లూటి వరకు పనులు కొనసాగుతున్నాయి. మల్లెం నుండి ఆత్మకూరు వరకు బ్రిడ్జి పనులు ఎక్కువగా ఉండడం వల్ల బ్రిడ్జి పనులు కొంత ఆలస్యంగా జరిగినప్పటికిని రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా పాములపాడు మండలంలో కృష్ణారావు పేట, రుద్రవరం గ్రామాల్లో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించారు. పాములపాడు మండలం కేంద్రంలో జాతీయ రహదారి బైపాస్ నిర్మించారు. ఎర్రగూడూరు గ్రామంలో ఊరికి నడిబొడ్డున జాతీయ రహదారి వెళ్తుంది. ఈ రహదారికి రోడ్డుకు వైపు సగం ఊరు, ఎడమవైపు సగం ఊరు ఉన్నది నిత్యం అటుసైడ్ ప్రజలు ఇటు ప్రజలు అటు రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఉంది అంతేకాక పశువుల మంద, పొలాలకు వెళ్లె ఎద్దుల బండ్లు, స్కూలకు వెళ్లె విద్యార్థులురోడ్డు దాటాల్సిన పరిస్థితి ఉంది. ఊరికి సెంటర్‌లో రోడ్డుపోవడంతో నిత్యం ప్రజలు అటువైపు ఇటువైపు తిరగాల్సి ఉంది. జాతీయ రహదారి నిర్మిస్తే వాహనాలు అతివేగంగా వస్తుంటాయని గ్రామానికి చెందిన కొంతమంది నాయకులతో పాటు ప్రజలు అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజా ప్రతినిధుల ద్వారా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. స్పందించిన జాతీయ రహదారి అధికారులు అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించేందుకు ముందుకు వచ్చిన సమయంలో గ్రామానికి చెందిన మరికొంత మంది నాయకులతో పాటు కొంతమంది ప్రజలు అండర్ పాస్‌బ్రిడ్జి నిర్మించకూడదని నిర్మిస్తే గ్రామాభివృద్ధికి అటంకం కలుగుతుందని గ్రామంలో ఫ్లేక్స్ బ్యానర్ ఏర్పాటుచేసి గత ఐదురోజుల క్రిందట రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈసమస్యపై జాతీయ రహదారి అధికారులు గ్రామానికి చేరుకొని విచారణ చేయడం కూడ జరిగింది.

**బ్రిడ్జి నిర్మిస్తే అభివృద్ధికి అటంకమా?**

బ్రిడ్జినిర్మించినప్పటికి సర్వీసురోడ్డు గ్రామంలోకి నిర్మించడం జరుగుతుందని తద్వారా ప్రతి ఆర్టీసి బసు స్ గ్రామంలోకి వచ్చి వెళ్తాయని గ్రామానికి రావాలనుకున్న ప్రతివాహనం సర్వీసురోడ్డు ద్వారా గ్రామంలోకి రావచ్చని ఎలాంటి ఇబ్బందులు అటంకాలు ఉండవని అమరావతికి వెళ్లె వాహనాలు బ్రిడ్జిపై వెళ్తాయని గ్రామంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటుందని కొంతమంది ప్రజలు అభిప్రాయాన్ని తెలిపారు. ఆ అంతేకాక నిత్యం ప్రజలు రోడ్డుదాటాలన్న అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అభి ప్రాయపడు తున్నారు. కొంత మంది వ్యక్తులు బ్రిడ్జి నిర్మిస్తే గ్రామానికి అభివృద్ధికి అటంకం కలుగుతుందని తమ అభిప్రాయాలు వెలబుచ్చుతున్నారు. ఏది ఏమైనప్పటికి ప్రజలందరికి ఇబ్బందులు కలుగకుండా జాతీయ రహదారి అధికారులు నిర్ణయం తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మంచిని పెంచుతూ చెడును తుంచుతూ మానవ ధర్మం పాటించాలి



**కర్నూలు విద్య, మార్చి 16, ప్రభాతవార్త:** సమాజంలో మంచిని పెంచుతూ చెడును తుంచుతూ మానవ ధర్మం పాటించిన వారు కావాలని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సుమన్ టీవీ ఇండస్ట్రీ నగరూరు రాఘవేంద్ర కోరారు. ఆదివారం అనాథ, రోగుల మధ్య పుట్టిన రోజును జరుపుకోవాలని మనం చేసే మంచి పనికి పదిమందికి ఆదర్శం అవ్వాలన్నారు. పుట్టిన రోజు రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణి చేయడం ఆనందంగా ఉందన్నారు. సమాజానికి మంచి చేస్తే ఆ సమాజం తిరిగి మంచి చేస్తుందని నగరూరు పేర్కొన్నారు. కుటుంబలో ఏవరో ఒకరు అనాధ ఆశ్రమాల మధ్య హాస్పిటల్‌లో రోగుల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడంలో వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపిన వారమవుతామన్నారు. ఈకార్యక్రమంలో డా.హర్ష, సుధీర్, వినీతతో పాటు ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు మంజునాథ్ ప్రధాన కార్యదర్శి సూర్య జర్నలిస్టులు మీసాల రామస్వామి, నందకిశోర్, రమేష్, చెన్నయ్య, సురేష్, పరమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలంలో పదిపరీక్షలకు సర్వం సిద్ధం

నేటి నుంచి మార్చి 31 వరకు పదిపరీక్షలు

మండల విద్యాశాఖ అధికారి బాలాజి నాయక్

**ఆత్మకూరు, మార్చి16, ప్రభాతవార్త:** నేటి నుంచి మార్చి 31వ తేది వరకు పది పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆత్మకూరు విద్యాశాఖ అధికారి బాలాజి నాయక్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 1500ల మంది విద్యార్థులు పది పరీక్షలు వ్రాసేందుకు హాజరవుతున్నారని వివరించారు. మొత్తం 7 పరీక్ష సెంటరులలో 7గురు చీపు అధికారులు మరో 7గురు డిపార్టుమెంట్ అధికారులు పర్యవేక్షణ కొనసాగుతుందని వివరించారు. 1500 మంది రెగ్యులర్ విద్యార్థులు, 271మంది ఓపెన్ పదవతరగతి పరీక్షలు వ్రాయనున్నారని వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు, బాలురు, పద్మావతి పాఠశాలలో మాత్రమే జరుగుతున్నాయని తెలిపారు. మిగతా అన్ని పాఠశాలలో రెగ్యులర్ పరీక్షలు జరుగుతున్నాయని వివరించారు. పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థినీ, విద్యార్థులు సమయపాలన పాటించి ప్రశాంతమైన వాతవరణంలో పరీక్షలు వ్రాసేందుకు జరిగిందని ఎంఈఓ బాలాజినాయక్ వివరించారు. ప్రభుత్వ హైస్కూలు 90, పద్మావతి హైస్కూలు 90, పద్మావతి 91 మొత్తం 271మంది ఓపెన్ పది విద్యార్థులు వ్రాస్తున్నారన్నారు. మొత్తం పరీక్ష కేంద్రాలలో సీసీకెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## బెంగూళూరుకు జాతీయ ఖోఖో ఎంపికకు ఆత్మకూరు క్రీడాకారిణీలు

: శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో శిక్షణ

: ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా



**ఆత్మకూరు, మార్చి16, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిన ఆత్మకూరు ప్రాంతం నుంచి మరో జాతీయ స్థాయి ఖోఖో క్రీడలకు ఎంపికైందుకు ఆత్మకూరు పట్టణం నుంచి బెంగూళూరు రాష్ట్రంలో జరిగే ఖోఖో జాతీయ క్రీడలకు క్రీడాకారిణిలకు ప్రత్యేక అభినందనలు ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ఎన్‌టిఆర్ కేవికే స్టేడియంలో శిక్షణ తీసుకోని జాతీయ స్థాయిలో ఖోఖో ఆడుతున్న క్రీడాకారిణిలకు తమ వంతు సహాయ సహకరాలు అందించామని గుర్తు చేశారు. క్రీడా అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాదికారిక సంస్థ రాష్ట్ర వ్యాప్త గుర్తింపు రావడం హర్షించదగ విషయమన్నారు. నంద్యాల జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి రాజు వచ్చే వేసవి క్రీడాశిక్షణ శిభిరాలలో ఎన్నడు లేని విదంగా 8 క్రీడలకు సంబందించిన సమ్మర్ క్యాంపు అనుమతులు ఇవ్వడం జరిగిందని వివరించారు. ఈ శిక్షణకు 30 రోజుల వరకే నేర్చుకునే క్రీడాకారులకు అన్ని విదాలుగా సామాగ్రి అందించడం జరుగుతుందని వివరించారు. క్రీడలో వాలీబాల్, పుడ్‌బాల్, ఖోఖో, కబడ్డి, తైక్వాండో బాక్సింగ్ షటిల్ బాల్, బ్యాడ్మింటన్ క్రీడలకు సంబందిచిన క్రీడాకారులకు అనంతపురం జిల్లా క్రీడాప్రాదికారక సంస్థ నుంచి దృవీకరణ పత్రం అందించి క్రీడలను అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తున్న శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. వేసవిలో జరిగే క్రీడలను సద్వినియోగం చేసుకునే విదంగా ముందుకు రావాలని వివరించారు. మోమిన్ మునీర్‌బాష, స్పోర్ట్స్‌క్లబ్ డైరెక్టర్ పఠాన్ షాహిద్‌ఖాన్, ఖోఖో కోచ్ మహెబుబ్, తదితరులు పాల్గోన్నారు.

## చాగలమర్రి ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడిగా మదల్లపల్లె సత్యనారాయణ

**చాగలమర్రి, మార్చి 16, ప్రభాతవార్త :** చాగలమర్రి మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులుగా మదల్లపల్లె లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తాను వాసవీకన్యకాపరమేశ్వరీదేవి కరుణా కటాక్షాలతో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యానన్నారు. తనకు సహకరించిన ఆర్యవైశ్యసభ్యులందరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులుగా మదల్లపల్లెలక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా కృష్ణం శివప్రసాద్, తొమ్మంద్రుమల్లికార్జున, ధర్మకర్త వంకదారలక్ష్మణబాబు, కార్యదర్శులు బచ్చుసుబ్రమణ్యం, మాలేపాటివెంకటేశ్వరబాబు, ముడియంజ్వాలానరసింహులు, కోశాధికారులుగా తొమ్మంద్రునాగేంద్రగుప్త, సహాయ కోశాధికారులుగా సుంకుజగదీష్‌కుమార్, బచ్చుశ్రీనివాసులు కమిటీ సభ్యులుగా కృష్ణంచంద్రశేఖర్, జూటూరుసుబ్రమణ్యం సుంకుఆనంద్‌బాబు, తొమ్మంద్రు నాగేంద్రకుమార్, బచ్చువెంకటసుబ్రమణ్యం, ఆదవేణిరవీంద్రకుమార్, మేడాపృథ్వీనాథ్, గౌరవసలహాసభ్యులు రాచమడుగుచెంచుసుబ్బారావుగుప్త, సుంకుజనార్ధనరావు, వేములపోలిశెట్టిలను నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అమ్మవారిశాలలో ప్రత్యేకపూజలు నిర్వహించగా ఆలయపూజారి పుల్లెటికుర్తిరాధాక్రిష్ణ వాసవీకన్యకాపరమేశ్వరీదేవి అమ్మవారికి హారతీ ఇచ్చి విశేషపూజలు జరిపారు. కార్యక్రమంలో వాసవీయువజనసంఘం అధ్యక్షులు జూటూరు ఉదయకుమార్, కమిటీ సభ్యులు, అవోపా అధ్యక్షులు సుంకురాజేష్, కమిటీ సభ్యులు బుగ్గమల్లేశ్వర అన్నసత్ర అధ్యక్షులు కృష్ణంశివప్రసాద్, కమిటీ సభ్యులు అయ్యప్పస్వామి సేవాసమాజము అధ్యక్షులు సుంకుజనార్ధన్‌రావు, కమిటీసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

– జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్

**నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త**

పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా అని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ అన్నారు. ఆదివారం నంద్యాలలో వివిధ అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న వారికి రూ.32,25,538ల సిఎం సహాయనిధి చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ అనారోగ్యసమస్యలతో బాధపడుతూ వైద్యసేవలు పొందడానికి స్థోమత లేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమన్నారు. ప్రమాదాలు, అనారోగ్యాలకు గురయ్యే వారు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ఆరోగ్యపరంగా ప్రాణాల మీదకు వచ్చినపుడు అత్యవసరంగా శస్త్రచికిత్స చేయడానికి స్థోమతలేకపోవడం, ఆర్థికస్థోమతకు మించి వ్యయం చేయవలసి వచ్చినపుడు మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌కు విన్నవిస్తే అప్పటికప్పుడు దగ్గరుండి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించిన అంశాన్ని ఫిరోజ్ గుర్తుచేశారు. పేదవారి శస్త్రచికిత్సలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 29మంది బాధిత కుటుంబాలకు రూ.32,25,538 విలువగల చెక్కులను ఆదివారం నంద్యాల ఎన్ఎండి.ఫిరోజ్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. నంద్యాల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అతి కొద్దికాలంలోనే రూ.76,91,290 ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద బాధితులకు అందజేసినట్లు ఫిరోజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జిలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

**వెలుగోడు, మార్చి 16, ప్రభాతవార్త:** పదవతరగతి పరీక్షలు సోమారం నుండి ప్రారంభం అవుతాయని పరీక్షలకు సంబంధిచిన ఏర్పాట్లన్ని సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగోడు మండలంలో పదవతరగతి పరీక్షలకు 725 మంది విద్యార్థులు రాయనున్నారని వారికోసం మూడు కేంద్రాలు, ఒకటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, మూడు డిపాల్ పాఠశాలల్లో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రానికి చీఫ్‌గా సత్యనారాయణ హేగ్డే, డిపార్టుమెంట్ అఫీసర్‌గా వెంకటసుబ్బయ్య, ఏపీ మోడల్‌స్కూల్‌కు చీఫ్‌గా వెంకటరమణ, డిపార్టుమెంట్‌కు న్యాయతుల్లా, డిపాల్ పాఠశాల కేంద్రానికి చీఫ్‌గా రఫీక్ అహమ్మద్ డిపార్టుమెంట్ అఫీసరుగా పార్థసారధిని జిల్లా ఉన్నతాధికారులు నియమించడం జరిగిందన్నారు. పరీక్ష ఉదయం 9.30 నుండి 12.45 గంటల వరకు కొనసాగుతుందని పరీక్ష రాసే విద్యార్థులు 9 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకొని వారికి కేటాయించిన పరీక్షా హాల్‌లో ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాలు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్‌కేంద్రాలు, పుస్తకషాపులు పరీక్ష జరిగే సమయంలో తెరవరాదని అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు

– పాతబస్టాండ్‌లో ప్రజలకు మజ్జిగ పంపిణీ..

**వెల్దుర్తి, మార్చి16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలో అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రటరీ అత్తులూరి క్రిష్ణకిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్యసంఘం పెద్దలు, కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మెయిన్‌బజార్‌లో ఉన్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి, గాంధీజి విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక పాతబస్టాండ్ చేరుకొని సముద్రాల సురేష్ కిరాణ దుకాణం ఎదుట ఏర్పాటుచేసిన మజ్జిగపంపిణీ కేంద్రాన్ని అతిథులు ఆర్యవైశ్య సంఘం నాయకులు సముద్రాల శ్రీరాములు, సముద్రాల సురేష్, ఒంగోలుసాయిప్రసాద్, ఆర్యవైశ్య యువజన సంఘం కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వేములశేషు, ఆ సంఘం జిల్లా కార్యదర్శి చాటకొండ కార్తీక్, ఆర్యవైశ్యసంఘం నాయకులు, ఆర్యవైశ్యులు పెద్దసంఖ్యలో హాజరు కాగా వారితో కలిసి ప్రారంభించారు. అక్కడ ఉన్న ప్రజలకు, బాటసారులకు, ప్రయాణికులకు వారు స్వయంగా మజ్జిగ పోసి అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రటరీ అత్తులూరి క్రిష్ణకిరణ్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణకై ప్రాణలర్పించిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అన్నారు. ఆయన అడుగుజాడల్లో మనమంతా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సముద్రాల శ్రీరాములు, సముద్రాల సురేష్, ఒంగోలుసాయిప్రసాద్, ఆర్యవైశ్య యువజన సంఘం కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వేములశేషు, ఆ సంఘం జిల్లా కార్యదర్శి చాటకొండ కార్తీక్, చాటకొండ సత్యనారాయణ, చాటకొండ ప్రసాద్, ఎం.వెంకటేశ్వర్లు, చిన్నిశ్రీనివాసులు, చిన్ని సుధాకర్, పి.శ్రీకాంత . కె.రాజు, టి.సురేష్, అమ్మవారిశాల శీను, ఎం.శ్రీధర్, ఎం.రాజేష్, అత్తులూరి రాఘవేంద్ర, కిశోర్, సంతోష్, ఆర్వేటి నాగరాజు, సురా మురళీక్రిష్ణ, కంబగిరిస్వామి, సన్నిధి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎంపి మద్దిలేటిరెడ్డి సేవలు చిరస్మరణీయం

– మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, మార్చి16, ప్రభాతవార్త:** సుప్రసిద్ధ సముద్ర శాస్త్రవేత్త డాక్టర్ ఎం.పి.మద్దిలేటిరెడ్డి సేవలు చిరస్మరణీయమని అరుణభారతి సాహితీ సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు కర్నూలు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో తెలుగు కళాస్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన డాక్టర్ ఎం.పి.మద్దిలేటిరెడ్డి సంస్మరణ సభలో బీసీ రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఎం.పి.మద్దిలేటిరెడ్డి నంద్యాల జిల్లాలో సుద్దమల్ల గ్రామంలో పుట్టి పెరిగి భారతీయ తొలి సముద్ర శాస్త్రవేత్తగా ఎదిగారన్నారు. ఆయన 1964 నుండి 1968 వరకు కెనడా దేశంలో ఉండి ప్రపంచలోని అన్ని సముద్రాలను సందర్శించి పరిశోధనలు చేశారన్నారు. సముద్ర శాస్త్రం పై ఆయన రాసిన పుస్తకాలను కేం బ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రచురించిందన్నారు. డాక్టర్ ఎం.పి.మద్దిలేటిరెడ్డి రచించిన సముద్ర శాస్త్ర గ్రంథాలు ప్రపంచంలోని అన్ని యూనివర్శిటీల్లో సముద్రశాస్త్ర, మత్స్యశాస్త్ర విద్యార్థులు పాఠ్య గ్రంథాలుగా చదువుకోవడం కర్నూలు, నంద్యాల జిల్లాలకు గర్వకారణమన్నారు. ప్రస్తుత సమాజంలో మానవీయ విలువలు అంతరించిపోతున్నయన్నారు. డాక్టర్ ఎం.పి.మద్దిలేటిరెడ్డి విదేశాల్లో భారతీయ సాంప్రదాయ విలువలను చాటి చెప్పారన్నారు. ప్రముఖ కథ రచయిత ఇనాయతుల్లా మాట్లాడుతూ డాక్టర్ ఎం.పి.మద్దిలేటిరెడ్డి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన తన సొంతూరు సుద్దమల్లను ఎప్పుడు విస్మరించలేదన్నారు. తన గ్రామ విశేషాలను తెలుపుతూ మా ఊరి ముచ్చట్లు పేరుతో ఆయన రాసిన పుస్తకం అత్యంత అరుదైనదన్నారు. అలాగే ఎంపి మద్దిలేటిరెడ్డి కుమార్తె మాలతీ మాట్లాడుతూ తమ తండ్రి తమకు అన్ని వేళల్లో స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. తమను ఎంతో క్రమశిక్షణతో పెంచి ఉన్నతస్థాయికి చేరేలా చూశాడన్నారు. డాక్టర్ ఎంపి మద్దిలేటిరెడ్డి కుమారుడు డాక్టర్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి కెనడాలో ఉండి కూడా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేశారాన్నరు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు మోహన్, టీజీవీ కళాక్షేత్ర అధ్యక్షులు పత్తి ఓబులయ్య, ప్రముఖ గజల్ గాయకుడు మహమ్మద్ మియా, మద్దిలేటి యాదవ్, గౌరు హరిచంద్రారెడ్డి, జంధ్యాల రఘుబాబు, డాక్టర్ ఎంపి మద్దిలేటిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**పాములపాడు (రూరల్), మార్చి 16, ప్రభాతవార్త:** నేడు జరగనున్న పదవతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 10వ తరగతి పరీక్షలకు మొత్తం 430 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. మండలంలో రెండు పరీక్షా సెంటర్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్ నందు 200 మంది విద్యార్థులు, ఏపీ మోడల్ స్కూల్ నందు 230 మంది విద్యార్థులు పరీక్షలు నేడు రాయనున్నట్లు తెలిపారు. ఈపరీక్షా కేంద్రాలకు జడ్పీహెచ్ హైస్కూల్ చీఫ్‌గా సిద్దయ్య, మోడల్‌స్కూల్‌కు చీఫ్‌గా మాదురిలను నియమించినట్లు ఎంఈఓ తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరుకావాలని తెలిపారు.

## అమూల్యరాజు కుటుంబానికి ఆర్థికసాయం

**పాములపాడు (రూరల్), మార్చి 16, ప్రభాతవార్త:** 8వ తరగతి విద్యార్థి అమూల్యరాజు ఈతకు వెళ్లి మృతిచెందిన విషయం తెలుసుకొని సింగపూరు తెలుగు సమాజం అధ్యక్షుడు టెకూరి నాగేశ్వర్‌రావు తమ తల్లి మాజీ సర్పంచ్ రామసుబ్బమ్మ ద్వారా అమూల్యరాజు కుటుంబానికి రూ.5 వేలు ఆర్థికసాయాన్ని అందించారు. మాజీ సర్పంచ్ రామసుబ్బమ్మ అమూల్యరాజు మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తపరిచారు. ఇలాంటి సంఘటన జరగడం ఎంతో బాధకరం అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రసిడెంట్ అల్ఫ్రేడ్, శివకుమార్, సోమని నాయక్, హరికృష్ణ నాయక్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు మరువలేనివి

– సర్పంచ్ బత్త బండ్లయ్య

**దేవనకొండ, మార్చి16, ప్రభాతవార్త;** అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని, ప్రతిఒక్కరూ పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడవాలని దేవనకొండ గ్రామ సర్పంచ్ భర్త బండ్లయ్య, రిటైర్డ్ హెచ్ఎం ఉచ్చీరప్ప పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం దేవనకొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు ఎంతో కృషి చేశారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని చెప్పారు. చెన్నైలో పుట్టి పెరిగిన పొట్టి శ్రీరాములు ముంబైలో రైల్వే ఉద్యోగం చేశాడన్నారు. ఆ తర్వాత గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై సబర్మతి ఆశ్రమానికి వెళ్లి ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లాడన్నారు. గాంధీజీ స్ఫూర్తితో హరిజనులకు ఆలయ ప్రవేశం చేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను అర్పించాడన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కృష్ణమూర్తిశెట్టి, కిరణ్, మురళి, బజారి, బండ్లయ్య, శ్రీనివాసులుయాదవ్, మల్లికార్జునరెడ్డి, వీరేష్, తిప్పన్న, వెంకటేశ్వరరెడ్డి, రామచంద్రుడు, దేవేంద్రయ్య, ప్రతాప్‌రెడ్డి, ఈశ్వర్, లక్ష్మన్న, ఉరుకుందురెడ్డి, నాగరాజు, నరసింహులు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన చిన్నరాముడు కుటుంబానికి రూ.25వేలు ఆర్థిక సహాయం

– రెవిన్యూ సహాయకులు సంఘం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేత

**గోనెగండ్ల, మార్చి, 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామ రెవిన్యూ సహాయకుడు చిన్నరాముడు (58) అనారోగ్యం మృతి చెందాడు. ఆయన కుటుంబానికి తహశీల్దార్, డిటి ఆదేశాల మేరకు హెచ్ కైరవాడి గ్రామ వీఆర్వో కె.రామకృష్ణ, సర్వేయర్ వెంకటేష , వారి కుటుంబానికి సంతాపం తెలియజేసి ఆయన దహన ఖర్చులకు రూ.25వేలు అందజేశారు. అలాగే గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం తరుపున రూ.5వేలు ఇవ్వడం జరిగింది. మృతి చెందిన చిన్నరాముడుకు భార్య, ఇద్దరు కుతూర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సంఘం సహాయకులు అధ్యక్షుడు టి.రంగన్న ,టి.రామాంజినేయులు, నభిసబ్, దస్తగిరి, తిరుమలేష్, ఐరన్‌బండ బడేసాబ్, చిన్ననెలటూరు దాసన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

**చిప్పగిరి, మార్చి, 16, ప్రభాతవార్త :** నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థినీ, విద్యార్థులందరూ కూడా ఒత్తడికి లోను కావద్దని విద్యాధికారి సావిత్రమ్మ విద్యార్థులకు సూచించారు. ఆదివారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరక మండల కేంద్రమైన చిప్పగిరి లో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మండలంలో మొత్తం పదవ తరగతి పరీక్ష రాసే బాలికలు బాలురతో కలిపి 387 మంది ఉన్నారన్నారు. ప్రైవేటు విద్యార్థులు 75 మంది, ఒకేషనల్ విద్యార్థులు 88 మంది పరీక్షలు రాస్తున్నారు. ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 239 మంది విద్యార్థులు, ప్రైవేట్ విద్యార్థులు 75 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 148 మంది విద్యార్థులు మరియు ఒకేషనల్ కు చెందిన 88 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు.

## కార్యకర్తలు అధైర్య పడకండి అండగా ఉంటాం

ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి



**చిప్పగిరి, మార్చి, 16, ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎవరు అధైర్య పడకుండన్ని అండగా ఉంటానని ఆలూరు ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి పేర్కొన్నారు ఆదివారం హాలహర్వి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసి శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. మండలంలో ని మల్లికార్జున పల్లె వైయస్సార్ పార్టీ నాయకుడు హుస్సేన్ కి మండల కో కన్వీనర్ (ఉపాధ్యక్షుడు) ఇచ్చినందుకు కృతజ్ఞతగా పార్టీ అభివృద్ధికి పనిచేస్తామని పల్లె ఉసేన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు . కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను పక్కనపెట్టి ప్రజలను మభ్యపెడుతుందని ప్రజలు కూటమి ప్రభుత్వ మోసాలను గమనిస్తున్నారని వారికి ప్రజలే తిరిగి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో చాకిబండ సూరి, కోక్కర చెడు జయరాముడు, బీరప్ప, రాజు, తో పాటు తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 10 పరీక్షలకు సర్వం సిద్ధం

–నేటి నుండి జిల్లా పదిపరీక్షలు

**కోవెలకుంట్ల, మార్చి 16, ప్రభావార్త :** నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా పదవి తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. అందులో బాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా పరీక్షలు 130కేంద్రాలను విద్యాశాఖ సిద్ధం చేసింది. ఈ పరీక్షలకు 130మంది చీఫ్‌లను ప్రభుత్వం నియమించింది అలాగే 130మంది డిపార్టు మెంటు అదికారులను ఏర్పాట్లు చేసింది. పరీక్షల పర్యవేక్షణకు 5 మంది ప్లైయింగ స్కాడు అదికారులను నియమించింది. అలాగే పరీక్షలు జరుగుతున్న కేంద్రాల వద్ద ఎలాంటి జిరాక్సు కేంద్రాలు ఉండరాదని కలెక్టరు రాజకుమారి అదేశించారు పరీక్ష కేంద్రాలు వద్ద 144 సెంక్షన్ అమలు చేస్తున్నట్లు కూడా కలెక్టరు తెలిపారు. పరీక్షకు హాజరైయ్యే విద్యార్థులకు కేంత్రము తాగు నీరు వైద్య సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు ఈపరీక్షలకు జిల్లాలో దాదాపు 25,525 విద్యార్థులు హాజరు అవుతున్నారు. వారు తమ హాలుటికెట్లు చూసిస్తే అర్టిసి బస్సుల్లో ఉచితంగా తీసుకుని వచ్చి తిరిగి తీసుకుని పోవాలని అదేశాలు జారీ చేశారు.

## అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు

– అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం – ఆర్యవైశ్య సంఘం

**బనగానపల్లె, మార్చి16, ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా బనగానపల్లె పట్టణ ఆర్యవైశ్యులు పట్టణంలో ఆర్యవైశ్య భవనం నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాముల విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్‌లు, ఆర్యవైశ్య సంఘం ప్రధాన సెక్రటరీ శ్రీరామ వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అమరజీవి పొట్టిశ్రీరాములు 1911 మార్చి 16న మద్రాస్‌లో జన్మించారని ఈయన విద్యాభ్యాసమంతా మద్రాస్‌లోనే జరిగిందని పొట్టిశ్రీరాములు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని తరువాత మళ్లీ 1941, 1942 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. పొట్టిశ్రీరాములు పట్టుదల, అంకుటిత దీక్ష నేటి యువతకు ఎంతో అవసరమన్నారు. ఈయన 1952 డిసెంబర్ 15న స్వర్గస్తులైయ్యారన్నారు. ఈయన ఉద్యమం ఫలితంగా 1953 నవంబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్ర అవతరణ జరిగిందని వారన్నారు. ప్రజల కోసం తమ జీవితాలను త్యాగంచేసిన మహనీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా పిల్లలకు రక్తదానం

**ఆలూరు రూరల్, మార్చి16, ప్రభాతవార్త:** కర్నూలులో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఆలూరు మండలంలోని అరికెర గ్రామానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్ అండ్ కళ్యాణ్‌రామ్ అభిమాన సంఘం నాయకుడు బొగ్గుల ఈరన్న ఆదివారం కర్నూలులో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బొగ్గుల ఈరన్న మాట్లాడుతూ అన్ని దానల్లో కన్నా రక్తదానం గొప్పదన్నారు. అలాగే పిల్లలకు రక్తం కావాలని అడిగిన వెంటనే కర్నూలుకు వెళ్లి రక్తదానం చేయడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు కర్నూలు జిల్లా జూనియర్ ఎన్టీఆర్ అండ్ కళ్యాణ్‌రామ్ అభిమాన సంఘం నాయకులు బోయపాటి మధు బొగ్గుల ఈరన్నను అభినందించారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ఎల్లవేళలా తాను సిద్ధంగా ఉంటానని బొగ్గుల ఈరన్న తెలియజేశారు.

## గుర్తు తెలియని మహిళా శవం లభ్యం

**ఆస్పరి, మార్చి 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో స్తానిక పెద్దబావిలో ఆదివారం గుర్తు తెలియని మహిళా శవం లభ్యం అయినట్లుగా సి.ఐ.మస్తాన్‌వలి తెలిపారు. ఆస్పరిలో ప్రజలు గత కొని దశాబ్దాలుగా ఈ బావినీటినే త్రాగేవారు, అంతేకాక కొన్ని శుభకార్యాలకు, కొత్తగా పెళ్లి అయిన దంపతులు కూడా ఈ బావిలోని గంగ నీరు ఇప్పటికి తీసుకెళ్ళడం జరగుతున్నది. అలాంటి బావిలో మహిళ శవం లభ్యం కావడం పెద్ద చర్చనీయాంశం అయింది. సంఘటన విషయం తెలియగానే పోలీసులు అక్కడికి చేరుకొని శవాన్ని బయటికి తీయగా మహిళ ఒంటిపై ఎర్రటి పంజాబి డ్రస్, చేతికి గాజులు, కాళ్ళకు పట్టీలు ధరించి ఉందని దాదాపు వయస్సు 30 నుండి 35 ఏళ్ళ వరకు ఉండవచ్చునని సి.ఐ.తెలిపారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

## ఆలూరు నియోజకవర్గానికి తాగునీరు అందించాలి

– ఎమ్మెల్యే విరూపాక్షి

**ఆలూరు రూరల్, మార్చి16, ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లాలోని ఆలూరు నియోజకవర్గానికి తాగునీటిని అందించాలని ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరూపాక్షి కోరారు. ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ ఆలూరు చెరువులో ఎస్ఎస్ ట్యాంక్ పెద్దగా చేయాలని, హాలహర్వి మండలంలోని చింతకుంట మరియు బాపురం గ్రామాలకు ఎస్ఎస్ ట్యాంకును పెద్దగా చేయాలని, చాకిబండ, తొకర్చేడు, సిరాఘపురం, మల్లికార్జునపల్లె, దేవేనేహాల్లు గ్రామాలకు రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని అలాగే ఆస్పరి మండలానికి పందికోన రిజర్వాయర్ నుంచి అన్ని గ్రామాలకు పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని అలాగే దేవనకొండ మండలం కొత్తపేట నుంచి పులాపురంకు పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని అలాగే బండకట్టు గ్రామానికి ఓహెచ్ఆర్ ట్యాంకు ఏర్పాటు చేయాలని, వెంకటాపురం నుంచి పల్లెదొడ్డి గ్రామానికి పైప్‌లైన్ ఏర్పాటుచేయాలని, ముద్దాపురం, కుంకునూరు గ్రామాల్లో ఓహెచ్ఆర్ ట్యాంకు పడిపోయిందని కొత్త ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలని అలాగే చిప్పగిరి మండలం నేమకల్, సంగాల, నగరడోణ గ్రామాలకు లైప్‌లైన్ ఏర్పాటుచేయాలని మంత్రిని మరియు జిల్లా కలెక్టర్‌ను, జిల్లా పరిషత్ చైర్మన్ ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి కోరారు. ప్రస్తుత వేసవి కాలంలో ఆలూరు నియోజకవర్గానికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు.

# దీనస్థితిలో.. జి జి హెచ్ పారిశుద్ధ కార్మికులు మృతి

**: ఐదు నెలలుగా జీతాలు ఇవ్వని ఏ వన్ శానిటైజేషన్ కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి**

కర్నూల్ హాస్పిటల్ మార్చి 16 ప్రభాతవార్త

ఈరోజు మధ్యాహ్నం కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు ఏ వన్ శానిటైజేషన్ కాంట్రాక్ట్ శ్రీనివాసరెడ్డి క్రింద పనిచేస్తున్న శానిటైజేషన్ ఉద్యోగి అయిన 43 గల నాగేష్ శానిటైజేషన్ ఉద్యోగి గత మూడు రోజులుగా ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లోనే చూపించుకుంటూ అక్కడే పని చేస్తూ ఉన్నాడు ఐదు నెలలుగా జీతాలు లేక డాక్టర్లు మందులు బయటికి వ్రాయించి ఇచ్చిన కొనుక్కోవడానికి డబ్బులు లేక దయానయస్థితిలో ఉన్నారు బయట ఎక్కడైనా చూపించుకుందామనుకుంటే ఏ వన్ కాంట్రాక్ట్ సమస్త వాళ్ళకి ఇవ్వాల్సి న ఈఎస్ఐ ఈఎస్ఐ పిఎఫ్ కంపెనీ వారు కట్టనందున అది కూడా పనిచేయలేదు గతంలో కూడా ఏ వన్ కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి ఎంతోమంది చనిపోతే వారికి కూడా పీఎఫ్ డబ్బులు ఇంతవరకు అందలేదు సూపర్డెంట్ ఎంతోమంది సూపర్డెంట్ లకు తెలియజేసిన చూస్తాము చేస్తాము అంటున్నారు కానీ ఎవ్వరూ పట్టించుకోము లేవడం లేదని ఏ వన్ సందేషన్ ఉద్యోగులు అన్నారు నాగేష్ మరణము వలన ఏ వన్ శానిటైజేషన్ యజమాని అయినా శ్రీనివాసరెడ్డి ఇప్పటికైనా ఉద్యోగులకు ఐదు నెలల జీతం ఈఎస్ఐ పిఎఫ్ కట్టాలని నాగేష్ మృతదేహాన్ని ప్రభుత్వ సర్వజన వైద్యశాల యందు గల గాంధీ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు గంటపాటు నిరసన చేసిన ఎవ్వరు స్పందించకపోవడంతో అక్కడి నుండి ఈ సందర్భంగా శానిటైజేషన్ సిబ్బంది మాట్లాడుతూ వారి సమస్యలు చాలా ఉన్నాయని ఏ వన్ కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి సూపర్వైజర్లు వారి వలన వచ్చే సమస్యలు ఒకదాని తర్వాత ఒకటి చెప్పుకుంటూ వచ్చారు అనంతరం కలెక్టరేట్ ముందున్న గాంధీ విగ్రహం దగ్గరికి రావాలని అందరూ నిర్ణయించుకొని వస్తుండగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అయినా డాక్టర్ వెంకటేశ్వర్లు వారితో మాట్లాడి వారికి నచ్చజెప్పి రేపు అనగా 17వ తారీకు శ్రీనివాసరెడ్డిని అతని చాంబర్కి పిలిపించి శానిటైజేషన్ సిబ్బందిని ఐదు మందిని పిలిపించి కూర్చోబెట్టి వారి సమస్యలను వివరించి సాధ్యమైనంత వరకు చర్చలు జరిపించి వారి సమస్యలను తీర్చుటకు ప్రయత్నిస్తానని సూపర్డెంట్ హామీ ఇచ్చాడు అనంతరం సూపర్డెంట్ మట్టి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు డబ్బులు కూడా



ఇచ్చాడు ఈ సమస్యపై సూపర్డెంట్ ని అడగగా ఇంతవరకు వీరి సమస్య ఏది తన వద్దకు రాలేదని మొట్టమొదటిసారిగా వచ్చిందని దీని పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు

# ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి పథకాన్ని పునఃప్రారంభించిన మంత్రి బీసీ

కొలిమిగుండ్ల, మార్చి16, ప్రభాతవార్త:

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి పథకాన్ని ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2018లో రూ.3.79కోట్లతో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని ఏర్పాటు చేశామన్నారు. 2019లో ఎన్నికలు రావడం వల్ల దీన్ని మా ప్రభుత్వంలో ప్రారంభించలేకపోయామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఇది మరుగునపడిపోయిందన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో మండలంలోని 21 గ్రామ పంచాయతీల ప్రజలకు శుద్ధ జలాన్ని ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో మళ్లీ దీన్ని పునఃప్రారంభించడం జరిగిందని గతంలోనే గ్రామాల్లో మినీ ట్యాంక్ ద్వారా తాగునీటి శుద్ధ జలాన్ని అందించామన్నారు. ఏ గ్రామంలోనైనా మినీ ట్యాంక్ లేకపోతే ఇప్పుడు ఆ గ్రామంలో మినీ ట్యాంక్‌ను ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధి ఆగదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. మే నెలలో తల్లికి వందనం పథకాన్ని విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. జూన్ నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా ప్రారంభిస్తామని తెలియజేశారు. అనంతరం అంకిరెడ్డిపల్లె గ్రామంలో సీనియర్ టీడీపీ నాయకుడు నంద్యాల రామేశ్వరరెడ్డి తల్లి మృతి చెందడంతో గ్రామానికి



వెళ్లి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకుడు మూలే రామేశ్వరరెడ్డి, వి.ఆర్.లక్ష్మిరెడ్డి, జయలక్ష్మిరెడ్డి, టి.చిన్నపురెడ్డి, కామిని కృష్ణరంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పెట్నికోట ఉసేన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, కొలిమిగుండ్ల టీడీపీ నాయకులు అందె రాము, చెలికి నాగేశ్వరరెడ్డి, ఉలువల ప్రసాద్, ఉలువల నరసింహుడు, వెంకటేశ్వరరావు, మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మరియు ఎంపిడివో శివప్రసాద్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతులమీదుగా మూలపెద్దమ్మ అమ్మవారి జాతర :

**మహోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల**

**- ప్రశాంతంగా జాతరను జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపు**



గడివేముల, మార్చి16, ప్రభాతవార్త;

మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ మూలపెద్దమ్మ అమ్మవారి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారంనాడు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి చేతులమీదుగా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక నివాసంలో అమ్మవారి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ మూల పెద్దమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గౌరు జనార్ధన్‌రెడ్డి, గడివేముల మండల టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, ఆలయ అధికారి రామలింగా రెడ్డి, ఆలయ చైర్మన్ దేశం నరేంద్రరెడ్డి, దేశం రమణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు సంజీవరెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, మాచర్లు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి ఆశయసాధనకు కృషి చేద్దాం

**- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్**


నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి



మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని కొనియాడుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని నంద్యాల జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి ఎన్.ఎండి.ఫిరోజ్ పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాల సంజీవనగర్ గేటు వద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్.ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ పట్టుదలకు, కార్యదీక్షతకు పొట్టిశ్రీరాములు మారుపేరని కొనియాడారు. ప్రజల ఆత్మగౌరవం కోసం అశువులు బాసిన మహనీయుడన్నారు. రాష్ట్రం కోసం 58రోజులు ఆమరణనిరాహారదీక్ష చేస్తూ ప్రాణాలు విడిచారన్నారు. హరిజనోద్ధరణకు ఆయన చేసిన కృషి అమోఘ మన్నారు. ఆనాడు దేవాలయాలో హరిజనులకు ప్రవేశం కల్పిం చాలని పోరాడిన వ్యక్తి పొట్టిశ్రీరాములన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు పొట్టిశ్రీరాములు జీవించే ఉంటారన్నారు. అమరజీవి పోరాటం, ప్రాణార్పణం గురి ంచి భవిష్యత్ తరాలకు తెలియజే యవలసిన బాధ్యత మనందిరిపై ఉందన్నారు. పొట్టిశ్రీరాములు అంకితభావం, అంకురితదీక్ష నేటి యువతరానికి ఆదర్శమన్నారు. అమరజీవి ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎన్ఎండి. ఫరోజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం టోల్‌గేట్ వద్ద కర్ణాటక మద్యం పట్టివేత

శ్రీశైలంప్రాజెక్టు, మార్చి16, ప్రభాతవార్త



నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం శ్రీశైలం టోల్‌గేట్ వద్ద బెల్గాం జిల్లా గుండేవాడి గ్రామ వాస్తవ్యులు కర్ణాటక మద్యం తీసుకువస్తున్నవారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని శ్రీశైలం సిఐ జి.ప్రసాదరావు తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే సంఘటన స్థలికి వెళ్లి బస్సులో వస్తున్న ఇరువురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. మద్యం తరలిస్తున్న శివశంకర్ దారెప్ప, ఆనంద్ అనే వ్యక్తుల నుండి 15 బ్యాక్‌పైపర్ ఫైన్‌విస్కి, 07 అఫీసర్‌చియిస్ సుప్రీం విస్కి, 22 టెట్రా పాకెట్స్ మద్యంను స్వాదీనం చేసుకున్నట్లు వివరించారు. తదుపరి వారిపై కేసు నమొదు చేయడం జరిగిందని చెప్పారు. ఈ మద్యం పట్టివేతలో సిబ్బంది రాఘునాధుడు, శివ మహేందర్‌రెడ్డి, మహేష్, అమర్నాధ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

కర్నూలు విద్య, మార్చి 16, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో పకడ్బందిగా ఈనెల 17 నుంచి 31వ వరకు పదవతరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 517 పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పరీక్షల నిర్వహణకు 172 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో జిల్లా వ్యాప్తంగా 40776 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. అన్నిపరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బిఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నారు. ఇప్పటికే 172 చీఫ్ సూపరింటెండెంట్‌లు, 1840 మంది ఇన్విజిలేటర్లు, 7 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 12 మంది రూట్ అధికారులు, 11 మంది సి సెంటర్‌కస్టోడియన్‌ల నియామకం పూర్తి అయిందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్‌టిసి ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో 24 గంటల విద్యుత్ మరియు తాగునీటి వసతి ఉంటుంది. ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్యసిబ్బంది నియామకం అందుబాటులో మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్‌ప్యాకెట్లు ఉంటాయన్నారు.

# ఆకుమల్ల గ్రామంలో టిడిపి వర్గ విభేదాలు

**- కర్రలతో ఒకరిపై ఒకరు దాడులు - ముగ్గురికి గాయాలు**

కోవెలకుంట్ల, మార్చి 16, ప్రభాతవార్త

నంద్యాల జిల్లా సంజామల మండలం ఆకుమల్ల గ్రామంలో టిడిపికి చెందిన ఇరువర్గాల మధ్య ఆదివారం ఘర్షణ చోటుచేసుకుంది. కర్రలపై ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఇరువర్గాల దాడిలో ముగ్గురు గాయపడ్డారు. గ్రామసంఘంలో ఆదిపత్యం కోసమే ఇరువర్గాలు ఘర్షణపడినట్లు తెలుస్తుంది. గ్రామానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సంజామల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత ఆకుమల్ల టిడిపిలో ముసలం పుట్టి ఒకేవర్గం రెండు వర్గాలుగా విడిపోయారు. డబ్ల్యు .గోవిందరెడ్డి, తిమ్మయ్యలు ఒక వర్గం కాగా మహేశ్వరరెడ్డి, రమణారెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, మోహనరెడ్డిలు మరో వర్గంగా ఏర్పడి గ్రామాధిపత్యం కోసం ఇరువర్గాలు పోటీపడుతున్నాయి. ఈ కోవలోనే గ్రామంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు విషయంలో ఒకరు గ్రామంలో ఏర్పాటు చేయాలని పట్టుబట్టగా మరొక వర్గం ఊరిబయట ఏర్పాటుచేయాలని పట్టుబట్టింది. దీంతో ఇరువర్గాల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నారు. మరోవైపు గ్రామసంఘంలో పెద్దమనుషులను ఏర్పాటుచేసే విషయంలో మళ్లీ ఇరువర్గాల మధ్య



విభేదాలు తలెత్తాయి. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో మహేష్‌రెడ్డి తలకు, రమణారెడ్డి చేతికి గాయాలు కాగా మోహన్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డిలకు బలమైన గాయాలు తగిలాయి. టిడిపికి చెందిన ఇరువర్గీయులు రోడ్లు భవనాల శాఖమంత్రి బిసి.జనార్దనరెడ్డి అనుచరులు కావడంతో పోలీసులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.

## బెల్టుషాప్‌లపై ఉక్కుపాదం :అర్బన్ సిఐ రాము

**: 12 క్వాటర్ బాటిలు సీజ్ చేసిన సిఐ**

**: డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో బెల్టుషాప్‌లపై ప్రత్యేక నిఘా**

**: పట్టణంలో పోలీసుశాఖ ఆద్వర్యంలో దాడులు**

ఆత్మకూరు, మార్చి16, ప్రభాతవార్త:



ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా బెల్టుషాప్‌ల నిర్వహకులపై ఆదివారం పట్టణంలోని ఏకలవ్యనగర్, వడ్లరామాపురం రస్తా సమీపంలో బెల్టుషాప్‌లు నిర్వహిస్తున్నారనే సమాచారం పోలీసులకు రావడంతో ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి రామాంజి నాయక్ ఆదేశాలతో దాడులు కొనసాగించడం జరిగిందని అర్బన్ సిఐ రాము విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్లరామాపురం రస్తాలోని పీట్ల శ్రీదేవి అనే మహిళ వద్ద 12 క్వాటర్ బాటిలు సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చడం జరిగిందన్నారు. వడ్డే శివలక్ష్మి అనే మహిళ వద్ద నుంచి 5లీటర్లు నాటుసారా సీజ్ చేసి కోర్టుకు హాజరపర్చడం జరిగిందని వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో పట్టణాలలో అక్రమంగా బెల్టుషాప్‌లు నిర్వహిస్తే పోలీసుశాక ఆధ్వర్యంలో ఉక్కుపాదం మోపడం తప్పదని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా బెల్టుషాప్‌లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేయక తప్పదని మీడియాకు వివరించారు. ఈ దాడులో ఆత్మకూరు పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి శ్రీరాములు

**- ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్**

పత్తికొండ, మార్చి 16, ప్రభాతవార్త:



ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 41 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రానాలు అర్పించిన మహనీడు పొట్టి శ్రీరాములు అని ఆయన ఆశయ సాధన కోసం మనం పని చేయాలని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కే శ్యామ్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని నాలుగు స్థంభాల కూడలీలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు శ్రీరాములు ప్రాణ త్యాగం వలన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఆయన జీవితం అందరికి ఆధర్శనీయమన్నారు. మహాత్మగాంధీ భోధించిన సత్యం, అహింస, హారిజనోద్దరణకు జీవితాంతం కృషిచేశారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి మహోత్సవాలకు బీసీ రాజారెడ్డికి ఆహ్వానం

బనగానపల్లె, మార్చి16, ప్రభాతవార్త:



జిల్లాలో ప్రముఖ శక్తిక్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి మహోత్సవాలకు బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు ఉగాది పండును పురస్కరించుకుని ఈనెల 30వ తేది నుండి ఏప్రిల్ 5వ తేది వరకు అమ్మవారి రాయబారాది జ్యోతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ ఈవో కామేశ్వరమ్మ ఆదివారం బీసీ రాజారెడ్డిని కలిసి ఆహ్వానపత్రికను అందజేసి ఉగాది ఉత్సవాలకు హాజరుకావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి జ్యోతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉగాది ఉత్సవాలకు ఉమ్మడి తెలుగు రా ష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో చలువ పందిళ్లు, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేసి అమ్మవారి దర్శనం త్వరగా అయ్యే లా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**- రూ.5.50లక్షల నగదు స్వాధీనం**

బనగానపల్లె, మార్చి16, ప్రభాతవార్త:



బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని నందవరం గ్రామంలో తొగట వీరక్షత్రియ సత్రం పక్కన ఉన్న చెట్ల కింద పేకాటాడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథ్‌రెడ్డి, ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు రాబడిన సమాచారం మేరకు దాడిచేసి జమ్ములమడుగు, ప్రొద్దుటూరు, బనగానపల్లె, సంజామలకు చెందిన సుమారు 22 మంది పేకాటాడుతుండగా వారిని అదుపలోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.5,50,410ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో జమ్ములమడుగుకు చెందిన సనా వెంకటయ్య, అనంతపురం జిల్లా పుట్లూరు మండలం వెంకన్నపల్లె గ్రామానికి చెందిన సంపంగి కృష్ణ, కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం సోములవారిపల్లె గ్రామానికి చెందిన బడుగు సతీష్ కుమార్, కడప జిల్లా పెద్దముడియం మండలం చిన్నపసుపల గ్రామానికి చెందిన గౌస్ బాషా, కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన కర్రెదాసి కొండయ్యలతో మరో 17 మందిని అరెస్ట్ చేసి వారి పై కేసు నమోదుచేసినట్లు ఆయన తెలిపారు.

## నకిలీ వెబ్‌సైట్లను నమ్మి మోసపోవద్దు : ఈఓ శ్రీనివాసరావు

శ్రీశైలంప్రాజెక్టు, మార్చి16, ప్రబాతవార్త



శ్రీశైలక్షేత్రంకు దర్శనార్థం వచ్చే భక్తులు నకిలీవెబ్‌సైట్లను నమ్మి మోసపోవద్దు అని శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు స్పష్టం చేసారు. శ్రీశైలంలో దేవస్థానం వసతిని ముందస్తుగా రిజర్వు చేసుకునేందుకు మరియు ఆయా ఆర్జితసేవలను, దర్శనం టికేట్లను ముందస్తుగా పోందేందుకు దేవస్థానం అన్‌లైన్ విధానాన్ని రుపోందించడం జరిగిందని వివరించారు. అదే విధంగా అన్ని ఆర్జితసేవా టికేట్లు, శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం టికేట్లు, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం మొదలైన అన్నిటికేట్లను ఆన్‌లైన్‌లో పోందేందుకు భక్తులు దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ డబ్లూడ బ్లూడబ్లూ. శ్రీశైలదేవస్థానం. ఓఆర్‌జి లేదా దేవదాయ శాఖ అధికారిక వెబ్‌సైట్ డబ్లూడబ్లూడబ్లూ. ఏపిటెంపుల్స్. ఏపి.గోఓవి.ఇన్ లను మాత్రమే వినియేగిచుకో వాల్సిందిగా వారు కోరారు. దేవస్థాన మరియు దేవదాయశాఖా వెబ్‌సైట్ కాకుండా భక్తులు ఇతర నకిలీ వైభ్‌సైట్లను నమ్మి మోసపోవద్దుని తెలిపారు. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 8333901351/52/53/ లను సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**- జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదరి ్శ ఎన్ఎండి.ఫిరోజ్**



నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త

పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా అని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ అన్నారు. ఆదివారం నంద్యాలలో వివిధ అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న వారికి రూ.32,25,538ల సిఎం సహాయనిధి చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ అనారోగ్యసమస్యలతో బాధపడుతూ వైద్యసేవలు పొందడానికి స్థోమత లేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమన్నారు. ప్రమాదాలు, అనారోగ్యాలకు గురయ్యే వారు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ఆరోగ్యపరంగా ప్రాణాల మీదకు వచ్చినపుడు అత్యవసరంగా శస్త్రచికిత్స చేయడానికి స్థోమతలేకపోవడం, ఆర్థికస్థోమతకు మించి వ్యయం చేయవలసి వచ్చినపుడు మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌కు విన్నవిస్తే అప్పటికప్పుడు దగ్గరుండి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించిన అంశాన్ని ఫిరోజ్ గుర్తుచేశారు. పేదవారి శస్త్రచికిత్సలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 29మంది బాధిత కుటుంబాలకు రూ.32,25,538 విలువగల చెక్కులను ఆదివారం నంద్యాల ఎన్ఎండి.ఫిరోజ్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. నంద్యాల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అతి కొద్దికాలంలోనే రూ.76,91,290 ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద బాధితులకు అందజేసినట్లు ఫిరోజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జిలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పులికనుమ ప్రాజెక్టులో వ్యక్తి గల్లంతు..!

**- చేపల వేటకు వెళ్లి కనిపించని ఆచూకీ**

పెద్దకడుబూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మండల పరిధిలో బాపులదొడ్డి, పులికనుమ గ్రామాల మధ్య ఉన్న పులికనుమ ప్రాజెక్టులో పులికనుమ గ్రామానికి చెందిన గొర్రెల నాగేంద్ర చేపల వేటకు వెళ్లి గల్లంతైనట్లు ఆదివారం గ్రామస్తులు విలేకర్లకు తెలిపారు. గ్రామానికి చెందిన 7మంది ప్రాజెక్టుపైకి వెళ్లారని అందులో కొంతమంది చేపలు పట్టేందుకు రిజర్వాయర్‌లోకి వెళ్లగా ప్రమాదవశాత్తు గొర్రెల నాగేంద్ర ప్రాజెక్టులో గల్లంతు అయ్యి వుంటారని గ్రామస్తులు వాపోతున్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ నిరంజన్‌రెడ్డి అర్థరాత్రి ప్రాజెక్టుపైకి వెళ్లి అక్కడున్న వ్యక్తులతో నాగేంద్ర గల్లంతుపై ఆరాతీశారు. ఆదివారం రెస్క్యూ టీంను పిలిపించి గాలింపు చర్యలు చేపట్టారు. నాగేంద్ర రిజర్వాయర్‌లోకి కొట్టుకుపోయారా..ఎక్కడైనా ప్రమాదవశాత్తు చనిపోయాడా..అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. సంఘటన జరిగిన 24గంటల తర్వాతే వ్యక్తి ఆచూకీ తెలుస్తుందని పోలీసులు తెలిపారు. చెరువుపైకి వెళ్లొస్తాని చెప్పి నాగేంద్ర కనిపించకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.



# అమ్మో మహానందికి వెళ్లితే.. జేబులు ఖాళీనే..!?

**: బస్సు దిగినప్పటి నుండి టెంకాయ కోట్టే వరకు పైసలే.. పైసలు**

నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి

మారుతున్న కాలానుగుణంగా పుణ్యక్షేత్రాలకు వెళ్లిన వెళ్లాలన్నా పేదలు పనికిరారు. ధనవంతులైతే తీర్థయాత్రలు, ప్రసిద్ధి చెందిన దేవాలయాలకు వెళ్లుతున్నారు. అక్కడ బస్సు దిగినప్పటినుండి తిరిగి వచ్చే సరికి జేబులు ఖాళీ అవుతున్నాయని అంటున్నారు అలాంటి పుణ్యక్షేత్రములో మహానంది కూడా ఉంది. నంద్యాల జిల్లా మహానంది అలయానికి వెళ్లితే దోపిడి వ్యవస్థపూర్తిగా అదికమైందనే అరోపనులు వినిపిస్తున్నాయి. మద్య తరగతి కుటుంబాలు మహానందికి వెళ్లాలంటే భయపడుతున్నారు. బస్సు దిగినప్పటి నుండి లైసన్సు దోపిడి జరుగుతోంది. బాత్రూం లెట్రిన్ నుండి అదిక రుసుం వసలూ పురుషులు మూత్ర విసర్జనకు బహిర్భూమికి వెళ్లున్న వైనము స్త్రీలకు తప్పిని అగచాట్లు ఉన్నాయి మూత్ర విసర్జనకు వెళ్లాలంటే కూడా రూ 5 నుండి 10రూపాయలు ఇవ్వాల్సిందే ప్రవేష ద్వారం వద్ద సెల ఫోన్ చెకింగ్ పేరుతో పురుషుల్ని మహిళ్ని బయట వ్యక్తులు తడుముతూ రాక్షసానందము పొందుతున్నటఅరోపనలు ఉన్నాయి. డబ్బు కోసం చేతి బ్యాగులు సైతము లగేజి కౌంటర్లో పెట్టివెల్లాంటూ హుకుం జారీ చేస్తున్నారు. మయట కోనేరుల వద్ద స్త్రీ పురుషులకు వేరు వేరుగాస్నానాలు చేయాలని నిర్ణయం అమలులో లేదు. కొందరు అన్యమతస్తులు అల్లరి మూకల అగడాలు స్త్రీలకు కేటాయించిన కోనేటిలో అర్దనగరనంగాస్నానాలు చూస్తు వెలికిగా నవ్వుతూ సునకానందము పొందుతున్నా అల్లరి ముకలు సందోట్లో సడే మియా అంటు దొంగలు స్నానము చేస్తున్న భక్తుల పర్సులు బ్యాగులు మరియు వస్త్రాలు చోరి చేసిన పట్టించుకునేనాదుడు లేరు. ప్రతి రోజు ప్రసాదం కౌంటర్లో చిల్లరలేదంటూ భక్తులతో చిట పటలు చేస్తున్నారు. వీటి నుండి దాటుకుంటూ ముందుకు వెళ్లితే ఉచితదర్శనము అడిగితేచుట్టు చూపించి చుక్కలు చూపిస్తు దర్శనము కల్పిస్తున్నారు. బతుకు జీవుడా అవంటు దర్శనము చేసుకుని బయటకు వస్తే ఖచ్చితంగా మహానందీశ్వరుని దర్శనము తర్వాత నవగ్రహాలకు దర్శనము చేసుకుని దీపాలు వెలిగించి మా జేబులు నింపాలంటూ దారికి అడ్డంగా కుర్చిలు వేసుకుని కూర్చుంటున్నారనే అరోపనలు ఉన్నాయి. ఎవరైనా భక్తులు మేము స్వామి దర్శనము తర్వాత నవగ్రహ దర్శనము చేసుకోముయఅంటే గొడవ తప్పకఖచ్చితంగా చేసుకోవాల్సిందే అంటు బలవంతముగా నవగ్రహాల గుడిలోకి పంపుతున్నారు అన్నింటికంటే చివరి ఘట్టం టెంకాయ కొట్టాలి అంటే దక్షణ సమర్పించుకోవాల్సిందే అది కూడా నూ 10కి తగ్గకుండా ఇవ్వాల్సిందే అనే అరోపనలు ఉన్నాయి. తదరంతము వినాయక నందిలో జోరుగా సాగుతున్న పూసల దండలు అంతరాలు యంత్రాలు తాయతులు దిష్టి యంత్రాలు మరియు రంగురాళ్ల వ్యాపారము ప్రి దేవస్థానం భక్తులకు తక్కువ ధరలో వసతి రూములు ఏర్పాటు చేస్తే మరి మహానందిలో మాత్రం ఎలాంటే వసతులు లేకుండా గబ్బిలా శబ్దాలతో, పాముల పహరాతో వాటిని భక్తులకు అవసానికి పనికి రాకుండా చేసింది ఎవరు? ఇంకోవైపు అనదికారిగా వసతి గేహాలు ఏర్పాటు చేయడమే కాకుండా



దర్శనముఅన్న వ్యవస్థ ఏర్పాటు చేసిన ప్యాకేజి రుసుం వసూలు చేసింది ఎవరు అనేది అక్కడ అరోపనలు వినిపిస్తున్నాయి ప్రవేటు వసతి గృహాలు మాత్రం వేల రూపాయల అద్దెలు వసూలు చేస్తూ కళ కళాలడుతున్నాయి,. ఈ సమస్యలు సామాన్య భక్తులకు కనిపిస్తున్న ఎందుకు పై స్థాయి అదికారులకు కనబడటము లేదు అనే ప్రశ్నిస్తున్నారువాటిపై ఎందుకు స్పందించడము లేదు. మరి వారిక ఏమైనా తాయిళాలు అందుతున్నాయా? ఉందుకు మహానంది దేవస్థానములోకి ఈఈఓ ఈఓకి ఇవి కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద మద్యతరగి భక్తులు మహానందికి రావాలంటే భయపడుతున్నారు అమ్మో మహానందికకి వెల్లితే జేబులు కాళీనే అనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. వీటిపై అదికారులు స్పందించాలని భక్తులు కోరుతున్నారు.